ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 18, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# బోయిన్‌పల్లిలో యువకుడు అదృశ్యం కలకలం



బోయిన్ పల్లి,ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి): న్యూ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన అకౌంటెంట్ చ. రాజేష్ (32) అదృశ్యమైన ఘటన కుటుంబంలో ఆందోళన కలిగించింది. ఈ మేరకు అతని తమ్ముడు చ. రాఘవేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసుల వివరాల ప్రకారం, రాజేష్ ఈసీఐఎల్‌లోని శ్రీ గణేష్ ఎలక్ట్రానిక్స్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తూ నూతన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 15న రాత్రి తాను



# పర్మిషన్ లేకుండా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు

-అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం బాలాజీ ఎంక్లేవ్‌లో పెంట్ హౌస్, సెట్‌బ్యాక్ ఉల్లంఘనలు
- మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

అల్వాల్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం బాలాజీ ఎంక్లేవ్‌లో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. సరైన అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడం, ముఖ్యంగా పెంట్ హౌస్‌లు ఏర్పాటు చేయడం, సెట్‌బ్యాక్ నిబంధనలను పూర్తిగా విస్మరించడం వంటి ఉల్లంఘనలు రోజురోజుకీ

# దివ్యాంగులకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



## పర్యాటక నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దుతాం

కోట్లాది నిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో వేగంగా హైదరాబాద్ అభివృద్ధి
-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
శాస్త్రిపురం - ఫలక్‌నుమ రైల్వేరైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) పర్యాటక నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాస్త్రి పురం - ఫలక్ నుమా మధ్య 71 కోట్లతో నూతనంగా నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శనివారం నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని రిబ్బన్ కట్ చేసి, బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్



## నల్ల బ్యాడ్జిలు ధరించి జిల్లా కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన!

-ఉద్యోగుల పిఆర్సీని జూన్ 2 లోపు ప్రకటించాలని డిమాండ్!
-రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావు
- టిజీఈ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మెమోరాండం అందజేత

# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**-తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్**
**-ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శంషాబాద్ మండలం పరిషత్ కార్యాలయం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యోగులు, గజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ ల జాయింట్ అక్షన్ కమిటీ రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు శనివారం మధ్యాహ్న భోజన సమయంలో రాష్ట్రంలోని అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టాలని నిర్ణయించడంతో అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల జిల్లా ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు జెఏసి నాయకుల ఆధ్వర్యంలో ఉద్యోగులు, పెన్షనర్ లు అధిక సంఖ్యలో హాజరై పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, జెఏసి నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సి కోసం ఏర్పాటు చేసిన శివశంకర్ కమిటీ నుండి నివేదికను తప్పించుకొని తక్షణమే 51% ఫిట్ మెంట్ జూన్ 2 లోగా తో పిఆర్సి అమలు పరచాలన్నారు. అదేవిదంగా అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లలో షరతులు లేని ఉచిత వైద్యం అందించేలా నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను మే 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ, పెన్షనర్ ల 13 వేల కోట్ల పెండింగ్ బకాయిలను విడతల వారీగా కాకుండా ఒకే దఫాలో వెంటనే చెల్లించాలన్నారు. అంతే కాకుండా ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరిచేందుకు విధివిధానాలు రూపొందించాలని వీటితో పాటు ఉద్యోగ, పెన్షనర్ లకు సంబంధించిన 64 డిమాండ్లను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగుల ంగా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో సహనంతో సంయమనం పాటించామని, ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పై డిమాండ్లను పరిశీలించి పరిష్కారం చూపాలని లేని పక్షంలో మరింత ఉద్ధృతంగా ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేష్ గౌడ్, మున్నూరు శ్రీకాంత్, హనుమంత్, లావణ్య, సుశీల జోష్నా, సునీత, క్రాంతికుమార్, ప్రదీప్, రాజేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన సంక్షేమం కోసం పనిచేసే నేత, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )** బిఆర్ఎస్ నాయకులు ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ముగ్గురు లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 130 – కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు రామ్ వినోద్ కుమార్ తండ్రి రామ్ గౌరీ శంకర్ కు రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ కు పద్మా నగర్ కు చెందిన జి.జగన్ తండ్రి జి.కిష్టయ్యకు 1,50,000/- లక్షలు ( లక్షా యాభై వేల రూపాయలు) మంజూరు కాగా ఇంకొక లబ్ధిదారుడు జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్ శ్రీనివాస్ నగర్ కు చెందిన రుద్రరాజు సాయి బాబా రాజు తండ్రి ఆర్. రామచంద్ర రాజుకు రూ. 1,00,000/-(లక్షా రూపాయలు) మంజూరు కాగా మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ సన్నా కవిత శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, గుబ్బల లక్ష్మీనారాయణ, విజయ్, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జిలు ధరించి జిల్లా కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన.!

**-ఉద్యోగుల పిఆర్సిని జూన్ 2 లోపు ప్రకటించాలని డిమాండ్!**
**-రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావు**
**- టిజీఈ జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మెమోరాండం అందజేత**



**ఇబ్రహీంపట్నం 17 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ప్రభుత్వం ఉద్యోగుల పిఆర్సిని జూన్ 2 లోపు ప్రకటించాలని, రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే రామారావు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (౧+జుజీూజ) సమరశంఖం పూరించింది. జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. 2వ పిఆర్సి (ూ=జ) కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కొత్త జునూ (జుఎజూశ్రీశీఎవవం నముశ్రీష్ట్ర ూఎష్ట్రవవఎవ) విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జ్రూూ)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ర్రూూ) పునరుద్ధరించాలి. ముఖ్యంగా 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేూజ విజ్ఞప్తి చేస్తోంది. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించబడుతుందని, రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావు తెలియజేశారు. తదనంతరం ౧+జుజీూజ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనేష్ కుమార్ నోరి, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, గోపాల్ నాయక్, పూర్ణచందర్, శాంతి శ్రీ, సైదమ్మ, రాకేష్, యశ్వంత్, అనిత, అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, జీవన్, కృష్ణారెడ్డి, జగన్మోహన్, రాఘవేందర్, శేఖర్ రెడ్డి, పాండు, యాదగిరి, రాములు, రాజు, బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య, లక్ష్మయ్య, డేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచారు

**- బేషరతుగా బిజెపి ఎంపీ తేజస్వి క్షమాపణలు చెప్పాలి**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి డిమాండ్**



**కొత్తూర్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి డిమాండ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాదిమంది యువత త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు పక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తు చేస్తూ ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్–పాక్ విభజన వంటిదే అయితే ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు.

# తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీలు

**మండల డివిజన్ కేంద్రాలలో వినతి పత్రాల సమర్పణ**



**ఉప్పల్ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మండల, డివిజన్ కేంద్రాల్లో వినతిపత్రాలు సమర్పణ. టీ జీ జేఏసీ ప్రతినిధి టీ జి ఆర్ ఎస్ ఏ ప్రధాన కార్యదర్శి బిక్షం ఆధ్వర్యంలో టీ జీ టి ఏ సెక్రటరీ జనరల్ తహశీల్దార్ ఉప్పల్ ఫూల్ సింగ్ చౌహాన్ మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కార్యక్రమములో టీ పీ యు ఎస్ ప్రతినిధులు పెన్షనర్ ల ప్రతినిధులు, వివిధ జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయములో చైత్ర అమావాస్య ప్రత్యేక పూజలు



**ఉప్పల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో చైత్ర మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది, ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి, బిక్షపతి, రాజగోపాల చారి, శ్రీను, పవన్, చోల్లేటి శ్రీనివాస్, శ్రీధర చారి పాలేర్ల గోపి, పాలకూర్ష దిలీప్, తీగ విట్టల్ రావు, నర్సింగ్ రావు, ప్రభు ధాత్, శామీర్ పేట హనుమంత్ రెడ్డి, బజార్ జగనాథ్ గౌడ్, కృష్ణరెడ్డి గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్, నర్సింహా రెడ్డి, అభిరామ్, నవీన్, ముదుగొండ రావి,, ప్రవీణ్ రెడ్డి, నర్సింహా రావు, కొత్తకొండ రమేష్, తురాయి దాస్ మహేష్, జగన్, బిక్షపతి, రామ్ ప్రకాష్, గోపి చారి, పసుపు నేటి రమేష్, వెంకటయ్య, కుమార్, భాస్కర్, చారి, నవీన్ గౌడ్, రాజు, సందీప్, మహేష్ కుమార్, ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్, భవాని శంకర్, లక్ష్మణ్, సంతోష్ కుమార్, బంటి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్, యది గౌడ్, వెంకటేష్, తదితర భక్తులు పాల్గొన్నారు.

## గాజులరామారం సర్కిల్‌లో హిందూ సమ్మేళనానికి భారీగా హాజరుకావాలని డెగల సతీశ్ బాబు పిలుపు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )**గాజులరామారం సర్కిల్‌లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో డెగల సతీశ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని రాబోయే ఆదివారం జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు ఇతర ప్రముఖ సభ్యులు కూడా పాల్గొన్నారు

## పిఆర్సి అమలు, పెండింగ్ డీఏలపై ఉద్యోగుల నిరసన..!

### - నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది ఆందోళన

### - ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేవెళ్లలో రెవెన్యూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. పిఆర్సిను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో ఉద్యోగులు తమ విధులు కొనసాగిస్తూనే నిరసన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య బోయిని, డిప్యూటీ తహసీల్దార్లు రాజశేఖర్, రాజేందర్, రాకేష్‌తో పాటు సీనియర్ సహాయకులు దుర్గేష్, జూనియర్ సహాయకులు, జీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## చైత్రమాస అమావాస్య సందర్భంగా కాలభైరవ ఆలయంలో విశేష పూజలు



**ఉప్పల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ఉప్పల్ భగాయత్ లో స్వయంభూగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో శుక్రవారం చైత్ర అమావాస్య సందర్భంగా , ఉదయం 6-05 నుండి 7. 10 పంచామృత మహా అభిషేకం, 7. 10 అలంకరణ, 8-00 హోమం, (గణపతి, నవగ్రహ, ప్రత్యంగిరా వారాహి, అష్ట భైరవ హోమం)మధ్యాన్నం 1-00 అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవపీతంగా జరిగాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గుమ్మడికాయ, కాకర,కంద, నిమ్మకాయ, నారికేల, దీపారాధనలు చేయడం ప్రత్యేక విశేషం, హోమము అనంతరము అన్నదానం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంపేతంగా జరిగాయి అనుకునేవారు గోత్రం పేర్ల నమోదు చేసుకున్నవారికి ఆలయ పూజారులు అర్చనలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు , కాలభైరవ స్వామి దివ్య అనుగ్రహం ను అందజేశారు ఈ కార్యక్రమంలో కాలభైరవ ఆలయ కమిటీ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరుగావు

**-రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కాపాడితే 25 వేలు వారితోషకం**

**-హైదరాబాద్ సిటి ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్**

**-ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ లో అరైవ్, అలైవ్ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్ సహకారంతో సిపిఆర్ పై అవగాహన**

**-పాల్గొన్న హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, శంషాబాద్ డిసిపి రాజేష్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంషాబాద్ లోని బేగం గార్డెన్ లో అరైవ్, అలైవ్ కార్యక్రమం ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, శంషాబాద్ డిసిపి రాజేష్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత్ రెడ్డి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో వారి కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉంది, వారు కోల్పోవడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారించడానికి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపితే మన ప్రాణమే కాకుండా రోడ్డున పోయే వారి ప్రాణాలను కూడా కాపాడే అవకాశం ఉందన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలలో 50 శాతం మృతి చెందే వారు ద్విచక్ర వాహనదారులే అన్నారు. బైకు నడిపేటప్పుడు ఎలిమెంట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగితే తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. బైక్ కూడా కండిషన్ ఉందా లేదా దాన్ని చూసుకొని వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశాలుంటాయి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్స్ అనే టైమ్ ఉంటుందని, ఆ సమయంలో గోల్డెన్ అవర్స్ లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం 25వేల పారితోషకాన్ని కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడి సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే దర్యాప్తు చేసి ప్రభుత్వం నుంచి రావలసిన 25వేల పారితోషకాన్ని అందిస్తారు అన్నారు. ఈ రోజుల్లో ఎక్కువగా గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరిగిందని దానిపై అవగాహన కల్పించడానికి డాక్టర్ హనుమంత్ రెడ్డి వారి హాస్పిటల్ బృందంతో సిపిఆర్ ను ఎలా ఉపయోగించాలి అనేదానిపై ఇక్కడ అవగాహన కల్పించడం చాలా సంతోషం అన్నారు. ఈ సిపిఆర్ పై అవగాహన ఉంటే ఎక్కడైనా ఎవరికైనా గుండెపోటు సంభవిస్తే సిపిఆర్ చేసి సమీపంలోని హాస్పటల్ తరలిస్తే ప్రాణాలు కాపాడుచున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ సిఐ సంజీవ్, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్, శంషాబాద్ ట్రాఫిక్ ఎస్ఐలు అనిల్ గౌడ్, శ్రీనివాస్,రమేష్, నూరుద్దీన్, ట్రాఫిక్ పోలీసులు, రక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- దివ్యాంగులకు స్కూటీలు, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** దివ్యాంగులకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవుపల్లి లోని తన నివాసం వద్ద ఐ. సి. డి. ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజేంద్రనగర్ మండలానికి సంబంధించి ప్రభుత్వం దివ్యాంగులకు భరోసా నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటీలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు మరియు డిజిటల్ రిపోర్టింగ్ కోసం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్,రాచమల్ల సురేష్, ఇంద్రసేనారెడ్డి, శంకర్, ధనుంజయ్, ఐ. సి. డి. ఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# బోయిన్‌పల్లిలో యువకుడు అదృశ్యం కలకలం

**బోయిన్ పల్లి,ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన అకౌంటెంట్ చ. రాజేష్ (32) అదృశ్యమైన ఘటన కుటుంబంలో ఆందోళన కలిగించింది. ఈ మేరకు అతని తమ్ముడు చ. రాఘవేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం, రాజేష్ ఈసీఐఎల్‌లోని శ్రీ గణేష్ ఎలక్ట్రానిక్స్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తూ నూతన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 15న రాత్రి తాను ఆఫీస్ సహచరులతో కలిసి నాసిక్ ట్రిప్‌కు వెళ్తున్నానని తమ్ముడికి ఫోన్‌లో చెప్పాడు. అయితే, సహచరులను సంప్రదించగా అలాంటి ట్రిప్ ఏదీ లేదని తెలిసింది. అనంతరం రాజేష్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# డీలిమిటేషన్ పేరిట దక్షిణాదిపై దాడి...బీజేపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

**-రాజకీయాలను పక్కన పెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా ముక్తకంఠంతో పోరాడాలి**

**- కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ డిమాండ్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** డీలిమిటేషన్ బిల్లు చట్టసభలకు వచ్చిన ఈ కీలక సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు అన్నీ కలిసి మన హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. రేవంత్ రెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అలాగే ఎం.కె. స్టాలిన్, పినరాయి విజయన్ కూడా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఈ రోజు మీరు ప్రశ్నించకపోతే, రేపు దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయానికి మీరు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ అంశం కాదు -- భవిష్యత్తులో మన రాష్ట్రాల అభివృద్ధి, హక్కులు, న్యాయం అన్నీ ప్రమాదంలో పడే పరిస్థితి. బీఆర్ఎస్, స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఇది. తెలంగాణ రాష్ట్రం వేలాది అమర వీరుల త్యాగాల ఫలితం. సోనియా గాంధీ ప్రజల భావోద్వేగాన్ని గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. అలాగే సుష్మా స్వరాజ్ కూడా తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పవిత్రమైన రాష్ట్రాలను అవమానించేలా బీజేపీకి చెందిన కొందరు నాయకులు మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలను పాకిస్తాన్‌తో పోల్చడం తెలుగు ప్రజలను అవమానపరచటమే. ఇది రెండు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే చర్య. బీజేపీ ఇప్పటికే విభజన హామీలను అమలు చేయకుండా,



బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ, ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలతో మరింత అవమానానికి పాల్పడుతోంది. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకుల వరకు ప్రతి ఒక్కరూ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత పన్నెండు సంవత్సరాలుగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం కోసం మేము సిద్ధంగా ఉన్నాం. బీజేపీ వెంటనే తన వైఖరిని మార్చుకుని క్షమాపణ చెప్పాలి, లేదంటే ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుంది.

# అమావాస్య సందర్భంగా బోయిన్‌పల్లి లో ఘనంగా అన్నదానం

**- అన్నదానం నిర్వహిస్తున్న రిటర్న్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ**

**బోయిన్ పల్లి.ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి అమావాస్య సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లిలోని రిటైల్ కూరగాయల మార్కెట్ పరిధిలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు.

**అన్నదానం కన్నా గొప్ప దానం లేదు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, "సాటి మనిషి ఆకలి తీర్చడం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. ప్రతి అమావాస్య రోజున ఈ విధంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, బల్రాజు, మార్కెట్ ప్రెసిడెంట్ మక్కాల అశోక్, వైస్ చైర్మన్ రమేష్, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నర్సింగ్, మక్కాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను పాకిస్తాన్ తో పోలుస్తూ తేజస్వి సూర్య మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**- 60 ఏళ్ల తెలంగాణ పోరాటం గురించి తెలుసుకో**

**- తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను బిజెపి పాలకులు ఓర్వలేక పోతున్నారు**

**- బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై మండి పడ్డ తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, ఇండియా, పాకిస్తాన్ ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోలుస్తూ కించపరుస్తూ మాట్లాడారు. తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలు ఏదైతే ఎంపీ మాట్లాడారో వాటిని వెంటనే వెన్నకితిస్కోని, తెలంగాణ ఉద్యమకారులకు, యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఎన్ నాయకుడు గొల్ల జాన్ హెచ్చరించారు. తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు అని అన్నారు. ఒకప్పుడు మీ కర్ణాటక ప్రాంతాలు కూడా హైదరాబాద్ రాష్ట్రంలో భాగమే..! నిజాం పాలనలో ఉన్నవే, తెలంగాణ చరిత్ర నీకు తెలవదు, మీ నరేంద్ర మోడీకి తెలవదు..! మీ తాత ముత్తాతల చరిత్ర ఏందో.. తెలుసుకొని మాట్లాడు తేజస్వి సూర్య..! బ్రిటిష్ కాలంలో ఇండియా – పాకిస్తాన్ విభజన ఎప్పుడు జరిగింది.? ఏపీ, తెలంగాణ విభజన ఎందుకు జరిగిందో..? అవగాహన లేకుండా రెండింటిని పోల్చుతూ మాట్లాడడం నీ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని అన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడితే తెలంగాణలోనే కాదు.. నీ కర్ణాటకలోనూ నిన్ను చెప్పులతో కొడతారు..!అవకాశం వచ్చినప్పుడల్లా బిజెపి నేతలు తెలంగాణ పట్ల అక్కస్సును వెళ్లగాక్కుతున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ.. ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తీరు బిజెపి పాలకులకు కంటగింపుగా కనపడుతుందా...? తెలంగాణ రాష్ట్ర ఎదుగుదల ఓర్వలేక పోతున్నారా..? బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది ఎంపీలు, అందులోని ఇద్దరు కేంద్ర మంత్రులు.. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారు.? తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని.. ఉద్యమంలో జైలుకెళ్ళి, లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారుల త్యాగాలను బిజెపి ఇంత చులకనగా చూస్తుందా..? అని గొల్ల జాన్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ వారి కార్యాలయంలో వెంకట్ గౌడ్ మరియు కూన రాఘవేందర్ గౌడ్ మరియు లింగం యాదవ్ వారి మిత్రబృందం కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు...

# బోయిన్‌పల్లిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డయల్ 100కు అందిన సమాచారంతో గురువారం మధ్యాహ్నం సమయంలో ఇంపీరియల్ గార్డెన్ ఎదుట ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు వరుణ్ అనే వ్యక్తి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ శాగంటి రాజేష్ వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనారోగ్యంతోమృతి చెందినట్లు అనుమానం. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరీక్షించగా, సదరు వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. స్థానికుల కథనం ప్రకారం.. మృతుడు గత కొన్ని రోజులుగా అదే ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. ప్రాథమిక సమాచారం మేరకు అనారోగ్య కారణాలతోనే మరణించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం బోయిన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# జీనుగు పుల్లారావు కి దళితరత్న అవార్డు...శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ – బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో సేవలను గుర్తించి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీ కి చెందిన జీనుగు పుల్లారావు కి దళితరత్న అవార్డును అందించిన సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పుల్లారావు ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, యడ్ల సత్యనారాయణ, కోటేశ్వరరావు, మణెమ్మ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోమిత్ యువశక్తి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ప్రశాంత్ జట్టు




**మేడ్చల్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** సౌమిత్ యువశక్తి క్రికెట్ టోర్నమెంట్ కప్ విజేతగా టీం ప్రశాంత్ కిష్టాపూర్ నిలిచింది. శుక్రవారం బిజెపి మేడ్చల్ నియోజకవర్గ యువ నాయకుడు ఎన్ సౌమిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని టోర్నమెంట్ లోని ఆఖరి మ్యాచ్ మేడ్చల్ డేర్ డెవిల్స్ అలాగే కిష్టాపూర్ టీం ప్రశాంత్ మధ్యన జరిగింది. కాగా ఈ సిరీస్ విజేతగా డేర్ డెవిల్స్ పై టీం ప్రశాంత్ కిష్టాపూర్ నెగ్గింది. విజేతగా నిలిచిన జట్టుకు బిజెపి నాయకుడు ఎన్ సౌమిత్ రెడ్డి చేతుల మీదుగా 25 వేల నగదును బహుమతిగా అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన డేర్ డెవిల్స్ మేడ్చల్ జట్టుకు 12,500 రూపాయల చెక్కును జట్టు సభ్యులకు అందించారు.

# అండర్‌పాసులు వెంటనే ఏర్పాటు చేయాలి..!

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఢిల్లీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** హైదరాబాద్--బీజాపూర్ జాతీయ రహదారి పరిధిలో అవసరమైన చోట అండర్‌పాసులు ఏర్పాటు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని నియోజకవర్గ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైవేపై పెరుగుతున్న ప్రమాదాలు, గ్రామాల మధ్య రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కీలక ప్రాంతాల్లో అండర్‌పాసులు ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చోట అండర్ పాసులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకోవాలని ఎంపీని ఎమ్మెల్యే కోరారు. హైవేపై అండర్ పాసుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని ఎంపీ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పోలీస్ రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, షాబాద్ దర్శన్, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, సర్పంచులు, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మాజీ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, అత్తెలి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం పంపిణీ

**- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాదం**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి, అస్మత్ పేట్ ప్రాంతంలోని అంబేద్కర్ చౌరస్తాలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం బోయిన్ పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం బోయిన్పల్లి నూతన అధ్యక్షులు గందె గౌరీ శంకర్ గుప్తా, ముద్దం నరసింహ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శ్యామ్ సుందర్, బొమ్మ శ్రీనివాస్, సంకీలం బాలేశం, రాము, వీరేశం, ఎలకంటి సత్యమూర్తి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సవాల్ స్వీకరించి వస్తే అరెస్టు చేస్తారా..?

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి**

**అవినీతిని నిరూపించాలన్న బిఆర్ఎస్ నాయకులు**

**దమ్ముంటే చర్చలకు రావాలని సవాల్ విసిరిన ప్రశాంత్**

**అడ్డుకుంటే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరు**

**బిఆర్ఎస్ నాయకులు పోలీసుల నడుమ తోపులాట**

**ఫార్మా బాధిత గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి**

**మండల కేంద్రంలో ఎమ్మెల్యే రంగారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**



**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మధ్యన మాటల యుద్ధం పెరగడంతో ఒకరిపై ఒకరు పరస్పరం దూషణలు ఆరోపించుకుంటున్నారు. ఫార్మాసిటీ బాధిత గ్రామమైన మేడిపల్లిలో ప్రజలతో చర్చలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి.. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి సవాల్ విసిరిన నేపథ్యంలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మేడిపల్లికి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చర్చల కోసం రావడంతో కాంగ్రెస్ నాయకులు, పోలీసులు అడ్డుకోగా ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఫార్మా భూములపై చర్చకు రావాలని సవాల్ విసిరితే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సవాల్ కు భయపడి వెనకడుగు వేశారని చెప్పారు. చర్చలకు రాకపోతే ఇలాంటి అవరోధాలు సృష్టించడం సరికాదని చెప్పారు. చర్చలకు సిద్ధమైన తనను అడ్డగిస్తే బిఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని దమ్ముంటే చర్చలకు రావాలని సవాల్ విసిరారు. సవాల్ స్వీకరించి వస్తే అరెస్ట్ చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం జరిగిందని చెప్పారు. ఈ క్రమంలో అవినీతి ఎక్కడ జరిగిందో నిరూపించాలన్నారు. తోపులాటలో పోలీసుల జులుం నశించాలని బిఆర్ఎస్ కార్యకర్తలు నినదించారు. పోలీసులకు బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటలో ప్రశాంత్ కుమార్ రెడ్డి ఎడమ చేతికి గాయాలయ్యాయి. అరెస్ట్ అయిన ప్రశాంత్ కుమార్ రెడ్డిని పోలీసులు కందుకూర్ పిఎస్ కు తరలించారు. అనంతరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

# కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన

**- డిప్యూటి తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన ఉపాధ్యాయులు**



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** టీజీఇజేఏసీ పిలుపుమేరకు కూకట్‌పల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి లో భోజన విరామ సమయంలో సమావేశమై, అనంతరం కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ డిమాండ్లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించి అందరికి అమోదయోగ్యమైన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించిన ఉపాధ్యాయులు**

ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు ఎం. వెంకట్, ప్రధాన కార్యదర్శి విట్టల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బి. విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, ఎస్ టి యు అధ్యక్షుడు జెడ్. రవీందర్, కృష్ణ గోపాల్, టీఎస్ యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు మస్తాన్, కాంప్లెక్స్ కన్వీనర్లు రాజశేఖర్, రమేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి

**క్రిమినల్ కేసు నమోదు చేసి జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలి.**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాకిస్తాన్ విభజనతో పోల్చడం సిగ్గుచేటు**

**త్యాగాలతో పునీతమైన తెలంగాణ గడ్డపై విషం కక్కిన బిజెపి ఎంపీ**

**మండిపడ్డ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) దేశ విభజనకు, రాష్ట్ర విభజనకు వ్యత్యాసం తెలియని బిజెపి పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్యకు పార్లమెంట్ సభ్యుడిగా క్షణం కూడా కొనసాగే అర్హత లేదని అతడి పార్లమెంటు సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ఆయన దేశభక్తుల ముసుగులో దేశద్రోహి అని తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై లోక్ సభలో కర్ణాటక బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును 1947 సంవత్సరం నాటి ఇండియా పాకిస్తాన్ దేశాల విభజనతో పోల్చడం సిగ్గుచేటు అన్నారు. దేశ అత్యున్నత చట్టసభలకు సభ్యుడిగా ఎన్నికైన ఒక వ్యక్తి దేశ విభజనకు రాష్ట్ర విభజనకు మధ్య వ్యత్యాసం తెలియకపోవడం తన అజ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. తెలంగాణ ప్రజానీకాన్ని కించపరిచేలా తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 60 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమాన్ని తీవ్రంగా అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణపై ఆయనకు ఉన్న అక్కస్సును ఆయన వ్యాఖ్యలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన అమరుల త్యాగాలను, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడడం బిజెపి నాయకులకు అలవాటుగా మారిందన్నారు. ప్రాణ త్యాగాలతో పునీతమైన తెలంగాణ గడ్డ, నిజాం రాజులను గద్దె దించిన చరిత్ర, లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర కలిగిన తెలంగాణను ఒక బిజెపి పార్టీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ సమాజం పై విషం కక్కుతున్న ఇలాంటి వ్యక్తులను బిజెపి పార్టీ పార్లమెంటుకు పంపిస్తూ దేశ ప్రజానీకానికి ఎలాంటి సందేశం ఇస్తుందన్నారు. అతడి పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి మళ్లీ పార్లమెంట్లు అడుగు పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా భౌగోళికంగా విడిపోయిన తెలుగు ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసే ఉన్నారన్నారు. తెలుగు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ తన పదవిలో ఒక్క క్షణం కూడా కొనసాగేందుకు అర్హత లేదన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలపై ప్రేమ ఉంటే విభజన హామీలపై మాట్లాడాలన్నారు. గిరిజన యూనివర్సిటీ, తెలంగాణలో ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని ఇప్పటివరకు తెలంగాణలో ఉన్న కాలేశ్వరానికి ఇచ్చారా, పాలమూరు రంగారెడ్డికి ఇచ్చారా అంటూ ఆందోజు రవీంద్ర చారి మండిపడ్డారు. తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయిన వారు కుటుంబ సభ్యులు లాగా కలిసే ఉంటున్నారని, వారి మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయి అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందని ఒక బిజెపి పార్లమెంటు సభ్యుడు తెలంగాణపై కనీస అవగాహన లేకుండా మాట్లాడడం దురదృష్టకరమన్నారు.

# బాలనగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

## -అతివేగమే ప్రమాదానికి కారణం... బాలానగర్ సిఐ నరసింహారాజు

**బాలానగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపాయి. అతివేగం, అజాగ్రత్త కారణంగా ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. చార్మినార్, ట్యాంక్ బండ్ చూసి సంతోషంగా ఇంటికి తిరిగి వస్తున్న ముగ్గురు స్నేహితుల ప్రయాణం అర్ధాంతరంగా ముగిసింది. శుక్రవారం తెల్లవారుజామున 3:50 గంటల సమయంలో బోయిన్‌పల్లి – కూకట్‌పల్లి ప్రధాన రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. సంగారెడ్డి జిల్లా అరుట్ల గ్రామానికి చెందిన చాకలి భరత్ (18) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో స్నేహితుడు సుభాష్(19)పరిస్థితి విషమంగా ఉంది. వినీత్ అనే యువకుడు కేటీఎం (కేటీఎం –౧+15 5928) బైక్‌పై భరత్, సుభాష్‌లను ఎక్కించుకుని అతివేగంగా వస్తుండగా, బీబీఆర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మలుపు వద్ద నియంత్రణ కోల్పోయాడు. బైక్ బలంగా డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. తలకు, ఛాతీకి తీవ్ర గాయాలవ్వడంతో భరత్ గాంధీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచాడు.



మృతుని తండ్రి చాకలి దుర్గేష్ ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సిఐ నరసింహ రాజు “అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సురంగల్ 14వ వార్డులో ప్రమాదకర విద్యుత్ తీగలకు ముగింపు దిశగా చర్యలు

## - కౌన్సిలర్ శ్రీధర్ వినతికి స్పందించిన డి ఈ రమేష్ చంద్ర వెంటనే సమస్య పరిష్కారానికి ఆదేశాలు



**మొయినాబాద్: ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ 14వ వార్డులో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న విద్యుత్ తీగల సమస్యకు త్వరలో పరిష్కారం లభించే పరిస్థితులు ఏర్పడ్డాయి. వార్డులో పాతబడి వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఇళ్ల పైభాగాల మీదుగా ప్రమాదకరంగా వెళ్తున్న లైన్లు స్థానికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సమస్యపై వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ బుధవారం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డి ఈ) రమేష్ చంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలోనే ప్రజలు ఈ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులో పాత లైన్లు సడలిపోవడం వల్ల గాలివాన సమయంలో ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అవుతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు తరచుగా ఎగిరిపోతున్నాయని ఆయన వివరించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఇళ్ల పైగా వెళ్తున్న తీగలను సరిచేయడం, వేలాడుతున్న లైన్లను బిగించడం అత్యవసరమని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డి ఈ రమేష్ చంద్ర, వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ) బానోతును ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. త్వరిత స్పందనతో చర్యలు తీసుకున్న డి ఈ రమేష్ చంద్రకు కౌన్సిలర్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. డి ఈ ఆదేశాలతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లని అశోక్ గౌడ్, ఎల్లని లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బలవంత భూసేకరణను మరువలేదు



## - మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల వెల్లడి

## - అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు

**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మేడిపల్లిలో ప్రజలలో చర్చకు రావాలని వ్యాఖ్యానించడంతో కిషన్ రెడ్డి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి ) బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున మేడిపల్లికి బయలుదేరారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. మేడిపల్లి గ్రామానికి రాకుండా ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా సిటీ పేరుతో వేల కోట్ల భూదందా నిర్వహించారని అన్నారు. ఫార్మా సిటీ గ్రామాలలో నిరుపేద ప్రజలకు ఎకరానికి రూ. 7, 8 లక్షలు ఇచ్చి బలవంతంగా భూసేకరణ చేసారని మండిపడ్డారు. చిన్న కారు సన్న కారు రైతాంగానికి కిషన్ రెడ్డి చేసిన విధ్వంస చర్యలు ఇప్పటికీ రైతులు మర్చిపోలేదన్నారు. కోట్ల విలువచేసే రైతుల భూములు రూ. 7, 8 లక్షలకే దారా దత్తం చేశారని మండిపడ్డారు. రైతాంగానికి తీరని నష్టం చేకూర్చిన మాజీ ఎమ్మెల్యే, ఆయన తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి మేడిపల్లికి ఏ విధంగా చర్చలకు వస్తారో రైతాంగమంతా గమనిస్తూనే ఉందన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు రగిలేలా చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిరంతరం ప్రజా సేవలో ఉంటూ ఇబ్రహీంపట్నం చెరువు సుందరీ కరణ, 100 పడకల దవాఖాన ఇలా చెప్పుకుంటే మరెన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారని అభివృద్ధికి అడ్డు రావద్దని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు ముచర్ల సంపత్, ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, గౌరారం వెంకట్ రెడ్డి, ఆడాల గణేష్ మాజీ సర్పంచ్ దూస రమేష్, సంగెం రాజు, చీర శేఖర్, నర్ర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నం మండల కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన

## -సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి

## - నిరసన కార్యక్రమంలో మండల ఉద్యోగులు



**ఇబ్రహీంపట్నం 17 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ఇబ్రహీంపట్నం మండల ఉద్యోగులు నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం ముందు, మధ్యాహ్న భోజన సమయంలో, డిఈ రాజు, ఆర్డబ్ల్యూఎస్ పిఆర్ఏఈ ఉస్మాన్ ఆధ్వర్యంలో, ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికై, పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, సురేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సర్ఫరాజ్, కార్యాలయ సిబ్బంది షఫీ కుమార్ తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా, ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల పిఆర్సిని వెంటనే అమలు చేయాలి, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి మరియు రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా వెంటనే అందించాలని మండల ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ యొక్క పిఆర్సిని వెంటనే అమలు చేస్తే, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మరింత చురుకుగా పనిచేయడానికి ఉత్సాహంగా ఉద్యోగులు ముందుకు వస్తారని తెలిపారు. తమ న్యాయమైన కోరికను త్వరలో అమలుపరచాలని ముకునూరు కార్యదర్శి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# దామరగిద్దలో న్యూట్రిషన్ హెల్త్ క్యాంప్ ప్రారంభం!

## -రూ 200 కే 39 వైద్య పరీక్షలు

## -ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్న కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు



**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** దామరగిద్ద గ్రామంలో న్యూట్రిషన్ హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను శుక్రవారం 9 వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య పరీక్షలు అందించడమే ఈ న్యూట్రిషన్ హెల్త్ క్యాంప్ లక్ష్యమని తెలిపారు. కేవలం రూ. 200కే 39 రకాల కంప్యూటర్ పరీక్షలు నిర్వహించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని కోరారు. క్యాంప్ శనివారం కూడా కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాల వెంకటయ్య, దొడ్డి సత్తయ్య, అక్నాపురం నర్సింలు, దొడ్డి మల్లేష్, ఎర్రవల్లి శంకరయ్య, బోడ పవన్, బోడ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల భద్రతపై అవగాహన సదస్సు



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మంగళవారం ఉదయం కమల నగర్ కమిటీ హాల్ నందు రోడ్డు భద్రత కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం భాగంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, డ్రంక్ అండ్ డ్రైవింగ్ ప్రమాదాలు సెల్ఫోన్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్ హెల్మెట్ తప్పనిసరి వాడకం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఎలా తగ్గించవచ్చో తెలియజేయడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు బేసిక్ లైఫ్ సపోర్ట్ పద్ధతులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అడిషనల్ డీఎస్పీ కోటేశ్వరరావు వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ రవిబాబు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం ఎస్ ఎల్ ఎస్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ హాస్పటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ ఇతర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు చారిత్రాత్మక ఆమోదం

### పార్లమెంట్‌లో ఘట్టాన్ని వీక్షించిన మహిళా నాయకులు



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** మహిళా సాధికారత దిశగా కీలక అడుగుగా భావిస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సందర్భంగా, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన మహిళా నాయకులు చారిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యమయ్యారు. ఎస్‌సీబీ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున ఆధ్వర్యంలో, మహిళా మాజీ కార్పొరేటర్లు ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో సమావేశమయ్యారు. ఎంపీ ఆహ్వానం మేరకు జరిగిన బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొన్న అనంతరం, వారు పార్లమెంట్‌లోని లోక్‌సభ గ్యాలరీని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ బిల్లును విజయవంతంగా ఆమోదించిన ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యం కల్పించే ఈ బిల్లు దేశ చరిత్రలో కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం అవుతున్నాయి

### కొత్తపల్లిలో యుజిడి పనులు సత్వరమే పూర్తి చేయాలి



**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లిలో గత నెల మెయిన్ రోడ్డు యుజిడి పనులు ప్రారంభించారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆలస్యంగా నత్తనడకన కొనసాగుతున్నాయని ఉప సర్పంచ్ కాలే అనిత, వార్డు సభ్యులు చెప్పారు. పనుల ఆలస్యంతో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఆమనగల్ – దొడ్లపాడు వెల్లే బస్సు రాకపోవడం వల్ల తండా వాసులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామం నుండి మరొక పెద్ద రోడ్డు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదని ప్రధానంగా అత్యవసర సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. నెలల తరబడిగా ఇండ్ల ముందు తీసిన గుంతలతో రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇంజనీర్, ఏఈ, పరిస్థితులను గమనించి కాంట్రాక్టర్ తో చర్చించి సత్వరమే వారం రోజుల్లో డ్రైనేజీ పనులు పూర్తయ్యేలా చూడాలని వారితో చర్చించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వంగ సంజీవ రెడ్డి, కంబాలపల్లి కుమార్, మహేశ్వరం వినోద, పోలే. శివ కుమార్, అ–రవింద్ గ్రామస్థులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షలతో నాలా అభివృద్ధి పనులు ప్రారంభం

### సంజీవ్ రెడ్డి గార్డెన్స్ నుంచి శివం భావి వరకు సీసీ స్లాబ్‌లు - - టుర్కపల్లి డివిజన్ 190లో మెష్ ఫెన్సింగ్ ఏర్పాటు





**అల్వాల్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం రుక్మిణి ఎంక్లేవ్ లో ప్రజల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. టుర్కపల్లి డివిజన్ 190 పరిధిలో సుమారు ?20 లక్షల వ్యయంతో ఓపెన్ నాలాపై సీసీ స్లాబ్‌ల నిర్మాణ పనులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంజీవ్ రెడ్డి గార్డెన్స్ నుంచి శివం భావి వరకు రెండు కాలనీలను కవర్ చేస్తూ ఈ అభివృద్ధి పనులు చేపట్టడం విశేషం. ఈ ప్రాజెక్టులో భాగంగా ఓపెన్ నాలాను పూర్తిగా కప్పే విధంగా సీసీ స్లాబ్‌లు వేయడంతో పాటు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇంటర్‌లింక్డ్ అల్యూమినియం మెష్‌తో ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయనున్నారు. దీంతో ప్రమాదాల నివారణతో పాటు కాలనీలలో పరిశుభ్రత మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసుల సంఘం( ర్ బి వర్స్) సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. అధ్యక్షుడు రామచందర్ ఆధ్వర్యంలో డేవిడ్, నరసింహ, లావణ్య, జగన్ మోహన్ రెడ్డి, యాది రెడ్డి, పాపయ్య, నరేందర్ రెడ్డి, సాయినాథ్, మనస, రూత్, పద్మజ తదితరులు హాజరై పనుల ప్రారంభానికి సాక్షులయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, నవీన్, ఆనంద్, రమేష్, డి. స్వామి, సురేందర్, నరేష్ రెడ్డి దేవ తదితరులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇన్‌చార్జ్ 190 ది 191 రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యాలు మెరుగుపర్చడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ నాలా అభివృద్ధి పనులు పూర్తయ్యాక కాలనీలలో డ్రైనేజీ సమస్యలు తగ్గి, నివాసితులకు మెరుగైన వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికులు ఈ పనులను స్వాగతిస్తూ, ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

# నిజమైన రైతులను గుర్తించి న్యాయం చేయాలి

### - భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్



**యాచారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** నిజమైన రైతులను గుర్తించి వారికీ న్యాయం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ చెప్పారు. మొండిగౌరెల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ పేరుతో ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లు 19. 68. 127 లలో మొత్తం 677–29 ఎకరాలు ప్రభుత్వ భూమి సేకరణకు గత సంవత్సరం లో నోటిఫికేషన్ ప్రకటించిందని చెప్పారు ఈ క్రమంలో గత కొన్ని రోజుల నుంచి రైతులు మెరుగైన పరిహారం కోసం ఆర్డీఓ కలెక్టర్ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి 30 లక్షలుగా నిర్ణయించడం జరిగిందని దీనిలో భాగంగానే అధికారులు రైతులు, ప్రజాప్రతినిధుల మధ్య కోట్ల రూపాయలు చేతులు మారుతునట్లు ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 19 లో 159 ఎకరాలు మరియు 127 లో 7 ఎకరాలు అదనంగా నమోదు చేసుకున్నారని భూమికి సంబంధం లేని వ్యక్తులు భూములను తమ పేర్లు మీద నమోదు చేసుకున్నారని నిజమైన రైతులను గుర్తించి వారికీ న్యాయం చేయాలనీ అధికారులను కోరారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో మంచిరెడ్డి దిగ్బంధం.!

### సాగర్ రహదారిపై బైఠాయించిన కార్యకర్తలు
### వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి
### ఆందోళన చేపట్టి ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు
### పోలీసులు రంగప్రవేశం చేసి కార్యకర్తలను చదరగొట్టారు
### అరాచకాలు ఆగడాలు ఆపకుంటే తిరగబడతాం...
### మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం 17 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** గత కొన్ని రోజులుగా స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పై చేసిన అవినీతి ఆరోపణలపై నిరసనగా కార్యకర్తలు సాగర్ రహదారిపై బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తనపై వచ్చిన ఆరోపణలను సవాలు చేస్తూ మేడిపల్లి గ్రామానికి రావాలంటూ ఎమ్మెల్యే రంగారెడ్డికి సవాల్ విసిరారు. దీనికి ప్రతివాదిగా నేను మేడిపల్లి రావడం కాదు, నువ్వు ఇబ్రహీంపట్నం డిపో పక్కన ఉన్న సాయిరాం వెంచర్ కరీముల్లా ఖాన్ భూముల వద్దకి, సీతారాంపేట్, ఆదిభట్ల గ్రామాలలో కబ్జాలకు పాలుపడ్డ భూముల వద్దకు రావాలని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. యాచారం మండలం, మేడిపల్లి భూములలో బినామీల పేరు మీద అక్రమాలకు పాల్పడినట్లు, తనపై చేసిన ఆరోపణలు తేల్చుకోవడానికి వెళ్లాలని పట్టుబట్టిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని, ఇబ్రహీంపట్నం కేంద్రంలోని తన బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో పోలీసులు శుక్రవారం ఆయనను బయటికి రాకుండా నిర్బంధించారు. దీంతో ఒక్కసారిగా సాగర్ రహదారి పైకి దూసుకొచ్చిన కార్యకర్తలు రహదారిపై బైఠాయించి ఆందోళనలో చేపట్టారు.. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రహదారిపై, ఎమ్మెల్యే రంగారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో, పోలీసులు రంగప్రవేశం చేసి, బిఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

**అరాచకాలు ఆగడాలు ఆపకుంటే తిరగబడతాం...**

సాగర్ రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను సమన్వయం చేసి, అనంతరం కార్యాలయంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిరూపించలేని వ్యక్తి తనపై మాట్లాడడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా మల్ రెడ్డి అరాచకాలు, అబద్దాలు, ఆగడాలు ఆపకుంటే తిరగబడతామని, మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి హెచ్చరించారు.!



# పర్మిషన్ లేకుండా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు

**అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం బాలాజీ ఎంక్లేవ్‌లో పెంట్ హౌస్, సెట్‌బ్యాక్ ఉల్లంఘనలు -**

**- మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**





**అల్వాల్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం బాలాజీ ఎంక్లేవ్‌లో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. సరైన అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడం, ముఖ్యంగా పెంట్ హౌస్‌లు ఏర్పాటు చేయడం, సెట్‌బ్యాక్ నిబంధనలను పూర్తిగా విస్మరించడం వంటి ఉల్లంఘనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, మునిసిపల్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రాంతంలో అనేక భవన యజమానులు నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు నిర్మించడం, అనుమతుల్లో లేని పెంట్ హౌస్‌లు ఏర్పాటు చేయడం స్పష్టంగా కనిపిస్తోంది. సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల కాలనీలో రోడ్లు సన్నగా మారి, భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు, అత్యవసర సేవల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఇకపోతే, ఈ అక్రమ నిర్మాణాల వల్ల డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియమ నిబంధనలను పాటించే గృహ యజమానులు నష్టపోతుండగా, అక్రమంగా నిర్మాణాలు చేసే వారు మాత్రం ఎటువంటి భయాందోళన లేకుండా కొనసాగించడం అన్యాయమని వారు అంటున్నారు. ప్రాంత ప్రజలు చెబుతున్న ప్రకారం, పలుమార్లు మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, కేవలం నోటీసులు జారీ చేయడం వరకు మాత్రమే పరిమితమై, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. కొందరు అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై మౌనం పాటించడం వెనుక కారణాలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణపై వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**-పికెట్ జెబియస్ చౌరస్తాలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నాయకులు**



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దహనం చేశారు. ఈ ఘటన పికెట్ ప్రాంతంలోని జెబియస్ చౌరస్తాలో చోటుచేసుకుంది. పార్లమెంట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, ఆయన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీశాయని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ పార్టీ తరచూ తెలంగాణపై ద్వేషాన్ని బయటపెడుతోందని ఆరోపించారు. గతంలో ప్రధాని కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు ఎంపీ తేజస్వీ సూర్య కూడా అదే ధోరణిని కొనసాగిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కదీర్వన్, వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి మధుకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత, ఉపాధ్యక్షులు బల్వంత్ రెడ్డి, శాంసన్ రాజు, సదానంద్, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, నాయకులు సంకి రవీందర్, సంతోష్‌యాదవ్, ధనలక్ష్మి, జమీల్, అరవింద్, నరేష్, మహేష్, సత్యనారాయణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దుతాం

**కోట్లాది నిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వేగంగా హైదరాబాద్ అభివృద్ధి**

**----రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**శాస్త్రి పురం - ఫలక్ నుమ రైల్వే రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ

రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) పర్యాటక నగరంగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దుతాం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాస్త్రి పురం – ఫలక్ నుమా మధ్య 71 కోట్లతో నూతనంగా నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శనివారం నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని రిబ్బన్ కట్ చేసి, బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీగా జిహెచ్ఎంసి పరిధిలో హైదరాబాద్‌ను దేశంలో గొప్ప అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలతో మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారు. మార్పుకు చిరునామాగా కోట్లాదినిధులతో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రోగ్రాం హైదరాబాద్ మహానగరం అభివృద్ధి వేగంగా కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతంగా హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్దామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ ప్రణాళిక బద్ధంగా హైదరాబాద్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడం వల్ల శాస్త్రీపురం ఫలక్ నుమా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వం ప్రాధాన్యత అని, నిర్ణీత సమయంలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసినందుకు అధికారులను అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వానికి మంత్రికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వాటర్ క్యాన్లు పంపిణీ



**తలకొండపల్లి,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల దాహార్తిని తీర్చడానికి తన సొంత నిధులతో తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ వాటర్ క్యాన్లను శుక్రవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్టాండ్‌లో బంగారు ఆభరణాల మాయం!

**- 6 తులాల నగలు ఎత్తుకెళ్లిన దుండగులు**



**చేవెళ్ల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల బస్టాండ్‌లో అప్రమత్తత లోపంతో బంగారు ఆభరణాలు మాయమైన ఘటన కలకలం రేపింది. ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన గంటెల్లి వెంకటయ్య (60) ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం.. ఈ నెల 17న ఉదయం తన రెండో కుమారుడి భార్యకు చెందిన సుమారు 6 తులాల బంగారు ఆభరణాలను వెంకటయ్య తీసుకుని బయలుదేరాడు. నగలను పెట్టెలో పెట్టి, కవర్‌లో ఉంచి తన ప్యాంట్ ఎడమ జేబులో భద్రపరిచాడు. శంకర్‌పల్లి నుంచి చేవెళ్లకు మనవడి మోటార్ సైకిల్‌పై చేరుకుని ఉదయం 10:30 గంటల సమయంలో నగలు జేబులో ఉన్నట్లు నిర్ధారించుకున్నాడు. అయితే కొద్దిసేపటికే బస్టాండ్‌కు వెళ్లి షాద్‌నగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సులో ఎక్కిన తర్వాత జేబు పరిశీలించగా 6 తులాల బంగారం కనిపించకుండా పోయింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## అమావాస్య సందర్భంగా హస్మత్‌పేట్‌లో అన్నప్రసాదం

**అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 17.(ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ 264 డివిజన్ పరిధిలోని లైన్స్ టౌన్ కాలనీ మెయిన్ రోడ్‌లో, నల్ల పోచమ్మ ఆలయం ఎదురుగా "ముద్దం నరసింహ యాదవ్ యువసేన" ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నసేవ చేయడం గొప్ప పుణ్యకార్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు దాగ్యాల శ్యాంసుందర్, మక్కల మహేష్, మణిరత్నం పటేల్, శ్రీనివాస్ గౌడ్, మక్కల గణేష్, శ్రీకాంత్, మల్లికార్జున్, డాక్టర్ అక్షయ్ అంకిత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ) డైరీ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ కు ఆహ్వానం
- వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శ్రీరస్తు కన్వెన్షన్ లో డైరీ ఆవిష్కరణ వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్16 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్ ఎలక్ట్రానిక్) 2026-27 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఉప్పల్ భగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో ఏప్రిల్ 19న నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు ఉప్పల్ ప్రెస్ క్లబ్ (రాజు ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు డైరీ ఆవిష్కరణ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి రావాలని కోరారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు

## తెలంగాణ ప్రజలకి తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలి.

**సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్.**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనేది ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏండ్ల కల అలాంటి కల సాకరమైన సందర్భంభాన్ని గురువారం నాడు పార్లమెంట్ లో పాకిస్థాన్ తో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకి వెంటనే క్షమాపణ చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ )అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రజలు తమ ఆత్మ గౌరవం కోసం,తమ ఆస్తిత్వం కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని 60 ఏండ్ల నుండి పోరాటాలు చేసి ఎంతో మంది ప్రాణాలు అర్పిస్తే ఈ రాష్ట్రం ఏర్పాటు అయింది అని అన్నారు. భూమీ,భూక్తి,విముక్తి కోసం సాగిన పోరాటాన్ని త్యాగాల ద్వారా ఏర్పడ్డ రాష్ట్రాన్ని ఉద్దేశించి గతంలో ప్రధాని నరేంద్ర మోడీ సైతం అనుచిత వ్యాఖ్యలు చేశారాని గుర్తు చేశారు. మతోన్మాద పార్టీ అయినా బీజేపీ ప్రతినిధులు తెలంగాణ ప్రాంతం,ప్రజలు,అమరుల త్యాగాలు అన్న ఏ మాత్రం గౌరవం లేదని అనేక సార్లు అవమానించారు అని గుర్తు చేశారు. తెలంగాణను తేజస్వి సూర్య అవమానించిన కూడా తెలంగాణ బీజేపీ ఎంపీలు కనీసం అభ్యంతరం చెప్పకపోవటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతోందని అలాంటి పోరాటాన్ని,పోరాటాల తెలంగాణని ఎవరు అవమానించిన ఊరుకునేది లేదని వెంటనే తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకి మరియు అమరుల కుటుంబాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అక్రమ రేషన్ బియ్యం తరలింపులో విద్యార్థి సంఘం నేత

- ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ పై కేసు నమోదు..
- ఆకాష్ నాయక్ పేర ఉన్న బులెరో వాహనంలో 25 క్వింటాళ్ల "రేషన్ బియ్యం" పట్టివేత
- ఆకాష్ సోదరుడు సంతోష్ చేత నిర్వాకం
- ఇతర రాష్ట్రాలకు రేషన్ తరలిస్తున్న వైనం







**కొత్తూర్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు సన్న బియ్యం సక్రమంగా అందడం లేదని.. నూకలు వస్తున్నాయని అరిచి గోల చేసే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పై అక్రమ రేషన్ బియ్యం తరలింపు కేసు నమోదయింది. తన పేరున ఉన్న బొలెరో వాహనాన్ని అతని సోదరుడు వాడుతున్నట్లు గుర్తించిన ఎస్వోటీ పోలీసులు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేసిన సంఘటన జిల్లేడు చౌదరిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పేరిట ఉన్న బొలెరో వాహనం నంబర్ టీజీ 07వి 4847 లో డ్రైవర్ పాత్లావత్ సంతోష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు గ్రామస్తుల వద్ద కొనుగోలు చేసి వాటిని మహారాష్ట్రలు విక్రయించేందుకు తరలిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. 40 కేజీల రేషన్ బియ్యం 56 సంచులు మొత్తం ఇసోటి పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. అదేవిధంగా వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులైన ఉన్నాయని పోలీసులు ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీసులు ఈ అక్రమ బియ్యాన్ని వెంటనే సిస్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. బొలెరో గూడ్స్ వాహనం డ్రైవర్ సంతోష్ ఆకాష్ నాయక్ కు సోదరుడు. అయితే విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా తరలింపు కేసులో చిక్కుకోవడంతో సంచలనం రేకర్తిస్తుంది. విద్యార్థుల హక్కుల కోసం, ఇతర ప్రజాప్రయోజనాల కోసం పోరాడే ఆకాష్ నాయక్ ఇలా రేషన్ బియ్యం అక్రమంగా తరలించే కేసులో బుక్ కావడంతో సంచలనం సృష్టిస్తోంది. పోలీసులు ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటినుండి తరలిస్తున్నారు దీని వెనుక ఎవరెవరు ఉన్నారు అనేక కారణాలతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

## రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో భారీ నిరసనలు

**- మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు**




**ఉప్పల్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** రామంతపూర్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో భారీగా నిరసన కు మద్దతుగా టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు 141% ఫీజు పెంపునకు తల్లిదండ్రుల తిరుగుబాటుచర్చల పేరుతో ఏడాదికి పైగా సాగుతున్న జాప్యంతో విసిగిపోయిన తల్లిదండ్రులు వీధుల్లోకి వచ్చారు. రాబోయే ఐదేళ్లపాటు ఫీజులను యథాతథంగా ఉంచాలని (ఫీజులను స్తంభింపజేయాలని) తల్లిదండ్రులు డిమాండ్. ఫీజు పెంపుపై లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు మొదటి టర్మ్ ఫీజు చెల్లింపులన్నింటినీ నిలిపివేయాలని తల్లిదండ్రులు సమిష్టి నిర్ణయం చట్టబద్ధంగా ఎన్నుకోవలసినతల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సంఘాన్ని (రాూ) తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ తక్షణమే ప్రిన్సిపాల్ ను తొలగించాలని డిమాండ్ గత ఏడాదిగా అమలు చేసిన "అతిగా ఏకపక్షంగా" ఉన్న ఫీజుల పెంపునకు సంబంధించి తల్లిదండ్రుల ప్రతినిధులు పాఠశాల యాజమాన్యం మధ్య జరుగుతున్న చర్చలలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో శుక్రవారం రామంతపూర్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పిఎస్) ప్రధాన ద్వారం వద్ద వందలాది మంది తల్లిదండ్రులు భారీ నిరసన చేపట్టారు. ఈ నిరసనకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు సురం శంకర్ ప్రశాంత్ గౌడ్ మనీష్ రవి పాల్గొన్నారు చర్చల పేరుతో ఏడాదికి పైగా సాగుతున్న ఈ జాప్యంతో విసిగిపోయిన తల్లిదండ్రులు, తమ నిరసనను తెలియజేయడానికి శుక్రవారం వీధుల లోకి వచ్చారు. ఈ నిరసనకు ప్రధాన కారణం విస్మయపరిచే విధంగా 141% ఫీజుల పెంపు. తల్లిదండ్రుల కోర్ కమిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత నాలుగేళ్లలో ఫీజులు ఏకంగా 141% పెరిగాయి. 2021లో ఒక్కో విద్యార్థి ఫీజు సుమారుగా ?83,630 ఉండగా, 2025 నాటికి అది ?2,01,628 మార్కును దాటింది. పాఠశాల భవిష్యత్ నిర్వహణ ఖర్చులను భరించడానికి ఇప్పటికే వసూలు చేసిన భారీ ఫీజుల పెంపు సరిపోతుందని వాదిస్తూ, రాబోయే ఐదేళ్లపాటు ఫీజులను ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించాలని---అంటే "ఫీజుల పెంపును నిలిపివేయాలని"---తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రామంతపూర్‌లో జరుగుతున్న నిరసనలకు హెచ్‌పిఎస్ బేగంపేట్ శాఖకు చెందిన తల్లిదండ్రుల ప్రతినిధులు కూడా సంఘీభావం తెలిపారు. ఈ రెండు శాఖలు కలిసి "ఫీజుల సమ్మె"ను సంయుక్తంగా ప్రకటించాయి. ఫీజులలో 0% పెరుగుదల ఉండదని పాఠశాల యాజమాన్యం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు మొదటి టర్మ్ ఫీజు చెల్లింపులన్నింటినీ నిలిపివేయాలని తల్లిదండ్రులు సమిష్టిగా తీర్మానించారు. ఆర్థిక భారం మాత్రమే కాకుండా నిరసన చేస్తున్న తల్లిదండ్రులు ఈ క్రింది విషయాలపై తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు:క్షీణిస్తున్న ప్రమాణాలు: రికార్డు స్థాయిలో ఫీజులు ఉన్నప్పటికీ ఆహారం, క్రీడా మౌలిక సదుపాయాలు విద్యా రంగంలో నాణ్యత దిగజారడం. ప్రాతినిధ్య లోపం: చట్టబద్ధంగా ఎన్నుకోబడిన తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సంఘాన్ని (రాూ) ఏర్పాటు చేయడంలో పాఠశాల తీవ్రంగా విఫలమవడం. ఆర్థిక గోప్యత: ఆడిట్ చేయబడిన ఖాతాలను పంచుకోవడానికి లేదా 141% పెరుగుదలను ఎక్కడ ఖర్చు చేస్తున్నారో సమర్థించడానికి యాజమాన్యం నిరాకరించడం వంటి తీవ్ర మైన సమస్యలు పరిష్కరిచంటలో ప్రిన్సిపాల్ పూర్తిస్థాయిలో విఫలమయ్యాడు. తన పదవిని 14 సంవత్సరాలుగా అనుభవిస్తూ, రిటైర్ అయినా మళ్ళీ తన కాలపరిమితిని పొడగించుకున్న ప్రిన్సిపాల్ ను తక్షణమే తొలగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి**

**- అదనపు డీజీపీ స్వాతి లక్రా**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు డీజీపీ స్వాతి లక్రా పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం శ్రీసాయి దంత వైద్య కళాశాలలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రత, సీపీఆర్‌పై డ్రైవర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్వాతి లక్రా, కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ



స్నేహ మెహ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని స్వాతి లక్రా పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, గమ్యం కంటే జీవితం ముఖ్యమని, నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎస్పీ స్నేహ మెహ్రా ట్రాఫిక్ నియమాల పాటన ప్రతి వాహనదారుడి బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై నాటికలు, రోడ్డు భద్రతపై లఘు చిత్రం ప్రదర్శించారు. అత్యవసర సేవలు, వైద్య రంగంలో సేవలందించిన పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, వైస్ ప్రిన్సిపాల్ సంపత్ రెడ్డి, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్సి వెంటనే అమలు చేయాలి: నల్ల బ్యాడ్జీలతో పి.ఆర్.టి.యు నిరసన

**--తహసిల్దార్ కు మెమోరాండం**

**పరిగి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ టీఎస్ పి.ఆర్.టి.యు శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి నీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించి, పెండింగ్ డిఏ లు, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు ఇచ్చి హెల్త్ స్కీమును సమర్థవంతంగా అమలు చేయాలని పి.ఆర్.టి.యు టీఎస్ పరిగి మండల శాఖ అధ్యక్షులు డి బుగ్గయ్య , గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ ప్రధాన కార్యదర్శి వి రాకేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ .... పరిగి తహసిల్దార్ ఎం వెంకటేశ్వరి కి మెమోరండం అందజేశారు. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా పి.ఆర్.టి.యు ప్రధాన కార్యదర్శి డి. అమర్ నాథ్ మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి ఓల్డ్ పెన్షన్శ్రీఅమలు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని పెండింగ్ బిల్స్ చెల్లించాలని, లేని పక్షంలో ఉద్యమ బాట తప్పదని ఉద్యమాల ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం పి.ఆర్.టి.యు సంఘానికి కొత్త కాదని



తెలియచేశారు తహసీల్దార్ ఎం వెంకటేశ్వరి మాట్లాడుతూ ఎంప్లాయిస్ సమస్యల మెమోరండాం ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు అసోసియేట్ అధ్యక్షులు సి. రామాంజనేయులు మధుసూదన్ రాష్ట్ర బాధ్యులు నర్సింలు. జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు జైపాల్ రెడ్డి. శ్రీనివాస్, నర్సిములు శ్రీనివాస్ భీమయ్య తోపాటు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ సభ్యురాలికి ఆరు లక్షల రూపాయల చెక్ అందజేత




**దోమ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మల్లెపల్లి పాఠశాలలో పనిచేసిన డప్పు చిన్న భీమమ్మ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించినందున ఆమె కుటుంబానికి టిఎస్ యుటిఎఫ్ తరఫున ఆరు లక్షల రూపాయల చెక్కు ను ముఖ్య అతిథులు మండల అభివృద్ధి అధికారి గ్యామ నాయక్,శివకుమార్ రెడ్డి దోమ సర్పంచ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి వెంకటప్ప,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చిన్నయ్య ల చేతుల మీదుగా దోమ మండల కేంద్రంలో చెక్ పంపిణి చేయడం జరిగింది.భీమమ్మ 2003 నుండి యుటిఎఫ్ లో క్రియాశీలక సభ్యురాలుగా ఉంటూ సంఘ కార్యక్రమాల్లో సుమారుగ దశాబ్ద కాలం పనిచేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి వెంకటప్ప మాట్లాడుతూ.. సామాజిక స్పృహ కలిగిన సంఘం ఉపాధ్యాయుల సమస్యలే కాక అన్ని వర్గాల కోసం ఆలోచించే ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు. రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ చిన్నయ్య మాట్లాడుతూ.. టీఎస్ యుటిఎఫ్ అంటేనే హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించేటువంటి సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి ఏ రాములు, గ్రామ ప్రథమ పౌరులు శివకుమార్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గ్యామ నాయక్, మండల విద్యాధికారి వెంకట్,మల్లెపల్లి సర్పంచ్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి బోయిని లక్ష్మయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జమున, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎన్ మల్లేష్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మేగ్య,జంగయ్య మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రవికుమార్ స్థానిక పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు జిల్లా కార్యదర్శులు,మండల కార్యదర్శిలు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, భీమమ్మ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ సదరం సర్టిఫికెట్ అందేలా చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** సదరం సర్టిఫికెట్ కు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఛాంబర్ లో సదరం క్యాంపుల నిర్వహణ, యుడిఐడి పోర్ట్ లో అప్లోడ్ పై డిపిఎం, ఏపీఎంలతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... సదరం సర్టిఫికెట్ కొరకు చేసుకున్న దరఖాస్తులన్నీ యూడిఐడి పోర్టులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. సదరం క్యాంపుకు ఎక్కువ మొత్తం లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తక్కువ మంది క్యాంపులకు హాజరవుతున్నా రనే విషయాన్ని అదనపు కలెక్టర్ గుర్తించారు. ఆధార్ సర్టిఫికెట్ కొరకు స్లాట్ బుక్ చేసిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇచ్చి క్యాంపులకు హాజరు అయే ్యలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఏ ద్వారా చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ఆయన ఆరా తీశారు. సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిప్యూటీ డిఆర్డిఏ నర్సింలు, డిపిఎం మహేష్, ఏపిఎంలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**పరిగి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. అదేవిధంగా జడ్పిహెచ్ఎస్ పరిగి నంబర్ వన్ పాఠశాలలో ఓపెన్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కి వారికి కావాల్సిన స్టేషనరీని రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ నుండి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ ప్రతాప్ చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే నేడు విద్య యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల తెలుగు పండితులు నరసయ్య అలాగే పాఠశాల ( టిఓఎస్ఎస్ ) కోఆర్డినేటర్ పాండు ఎగ్జామ్స్ రాయాల్సిన మెలకువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ టీం మెంబర్స్ తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధవాహన డ్రైవర్లకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమం

**మోమిన్ పేట్ ఎస్ ఐ భరత్ భూషణ్**




**మోమిన్ పేట్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు మోటార్ సైకిల్ నడిపే వారి కి ఆటో డ్రైవర్లకు మరియు భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి లోకల్ ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్ల తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారని తెలిపారు ఈ సందర్భంగా మోమిన్ పేట్ ఎస్ ఐ భరత్ భూషణ్ మాట్లాడుతూ .. రహదారి భద్రత లో భాగంగా డ్రైవర్లకు అత్యవసర సమయంలో సిపిఆర్ గురించి ప్రతిఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపార్ ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్ల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆటో డ్రైవర్లు , పాఠశాల బస్ డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహన డ్రైవర్స్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నపిల్లల్లో మెదడు అభివృద్ధిపై అవగాహన
## ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ

**మోమిన్ పేట్ ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల దుర్గం చెరువు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పిల్లలు భాషా నైపుణ్యాలను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో భాష నైపుణ్యాలను మెరుగుపరచాలంటే వారికి పిక్చర్ కార్డులను మరియు కథలను ఉపయోగించి పిల్లలు మనం మాట్లాడితే తిరిగి మాట్లాడేలా ప్రోత్సహించాలని అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలతో వారికి అర్థమయ్యే విధంగా మాట్లాడుతూ వారికి అవగాహన కల్పిస్తూ పిల్లల్లో మెదడు అభివృద్ధిపై అవగాహన కలగడానికి అవసరమైన ఆటలు మరియు కథలు చెబుతూ వారి నైపుణ్యాలను పెంపొందించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ పంచాయతీ కార్యదర్శి సుప్రియ వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు మంగమ్మ రాములమ్మ హాయ్ అమ్ములు లక్ష్మి అనసూయ పిల్లలు వారి తల్లులు తదితరులు పాల్గొనడం జరిగింది

# మోత్కూర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ్ పక్వాడా కార్యక్రమం



**దోమ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి ) :** ఈరోజు మోత్కూరు గ్రామపంచాయతీ పరిధిలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించబడినది.ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో గ్యామా, సిడిపిఓ నెహ్రూనిషా బేగం, స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు ఐసిడిసి సూపర్వైజర్ నర్సమ్మ, స్థానిక పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పాండు మరియు మోత్కూర్ అంగన్వాడి సెంటర్ టీచర్స్, గోన్యా నాయక్ తండా,కేశిలమ్మ తండా,చెంచు కాలనీ అంగన్వాడి టీచర్లు,ఆయాలు మరియు పిల్లల తల్లులు పాల్గొని పిల్లలకు అన్న ప్రసన్నం చేయించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో గ్యామా మాట్లాడుతూ..చిరు ధాన్యాలు,ఆకు కూరలు తినడం వలన రక్తహీనత రాదని పేర్కొన్నారు.సిడిపిఓ మాట్లాడుతూ..మన పల్లెల్లో చౌకగా దొరిగే పండ్లు,ఆకు కూరలు తినాలని సూచించారు.సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ..గ్రామంలో ని మహిళలు,గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ ఏ డబ్ల్యూ సెంటర్ లో ఇచ్చే పౌష్టికాహారం ను తీసుకోవాలన్నారు.అనంతరం సూపర్వైజర్ నర్సమ్మ మాట్లాడుతూ..పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు.అలాగే 5 సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కూడా నిర్వహించడం జరిగింది.

# బ్లాక్ మెయిల్ రాజకీయలు వద్దు

**-సర్వే నంబర్ 130 ముమ్మాటికీ పట్టా భూమినే**

**-అవగాహన లోపంతోనే కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు**

**-మీడియా సమావేశంలో అబ్దుల్ ఆహాద్**



**తాండూరు ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :-** ప్రస్తుతం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొందరు కౌన్సిలర్లు కావాలని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ ఇట్టి సర్వేనెంబర్ 130 భూమి ప్రభుత్వానిదేనని ఆరోపణలు చేస్తున్నారని తాండూర్ పట్టణానికి చెందిన అబ్దుల్ ఆహాద్ పేర్కొన్నారు. ఇట్టి భూమి తనదే అనే ఆధారాలతో పాటు సర్వే రిపోర్టు కూడ తన వద్ద ఉన్నాయని మీడియా ముందు ప్రవేశపెట్టారు. కావాలని అనవసరంగా తనను అభాసు పాలు చేసెందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాల కోసం నెల జీతం విరాళంగా అందించిన ఉపాధ్యాయుడు

**విద్యార్థులకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు**

**చౌడాపూర్ మండల విద్యాధికారి సి. రామచందర్**

**ఉపాధ్యాయుని ప్రత్యేక అభివందనాలు**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోనిఎంపీపీస్ పుర్సంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఒక నెల జీతాన్ని విద్యార్థుల కోసం విరాళం చౌడపూర్ మండలం విద్యాధికారి సి రామచందర్ ప్రత్యేక అభినందనలు తెలుపుతూవారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఉదరా స్వభావముతో ఉపాద్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి మనసుతో సహాయం చేయడం గొప్ప విషయం అని,విద్యార్థులు ప్రగతి,ఉన్నత శిఖరాలు చేరడం కోసం ఉపాధ్యాయుల సపోర్ట్ అవసరం,అటువంటి గొప్ప మనసు చాటుకున్న ఉపాధ్యాయున్ని మండల విద్యాధికారి సి.రామ చందర్ హార్షం వ్యక్తం చేస్తూ,మాట్లాడుతూ ప్రత్యేకశీగా అభినంధించారు,చౌడాపూర్ మండలం,పురుషంపల్లి గ్రామ ఎంపీపీస్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తమ ఉదార స్వభావాన్ని, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమను చాటుకున్నారు.పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే,ప్రోత్సహిస్తూ మహోన్నత ఆశయంతో,ఉపాధ్యాయుడు బి చంద్రశేఖర్ రెడ్డి,తమ ఒక నెల పూర్తి వేతనాన్ని పాఠశాల విద్యార్థుల కోసం విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని విద్యార్థులకు అవసరమైన,పాఠశాల అభివృద్ధికి మరియు ఇతర విద్యా సామాగ్రి కొనుగోలు చేయుటకు వినియోగించనున్నట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.ప్రాథమిక దశలోనే పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తే వారు భవిష్యత్తులో గొప్పగా ఎదుగుతారు.నా వంతు బాధ్యతగా ఈ చిన్న సహాయం చేస్తున్నాను అని చెంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఉపాధ్యాయుని ఈ త్యాగనిరతిని కొనియాడుతూ పాఠశాల, మరి మరికల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ,కాంప్లెక్స్ పిఆర్పి విజయ్,రఘు,ప్రధానోపాధ్యాయులు సల్మాబేగం,గ్రామ పెద్దలు,గ్రామ సర్పంచి వెంకటయ్య,వార్డు మెంబర్స్ అమ్మ పాఠశాల చేర్మెన్ సక్రీబాయి మేడం,సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని,హర్షిస్తూ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మాజీ సర్పంచ్ అశోక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**దౌల్తాబాద్ ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని అల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నందరం అశోక్ నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారం రోజుల కిందట మాజీ సర్పంచ్ అశోక్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శుక్రవారం రోజు అల్లాపూర్ లోని మాజీ సర్పంచ్ నివాసనికి చేరుకొని బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే అశోక్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కొడంగల్ కౌన్సిలర్ వాణిశ్రీ మధు యాదవ్,మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిములు, తోక ఆశప్ప, బాలరాజు, సంతోష్, మైపాల్, వీరేందర్, అశోక్, పాకిరప్ప,రమేష్, వెంకట్రాములు, దస్తప్ప, దశరత్, ఉపసర్పంచ్ అశోక్, సురేష్, మాదారప్ప బర్రె రాజు, మల్లు ఆశన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**బషీరాబాద్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలంలోని మైల్వార్ వాగు నుండి ఎటు వంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవా ణా చేస్తున్న శ్యామప్ప , గోవింద్ రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు

# అమరవీరుల త్యాగాలను కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ ఉద్యమకారుడు అజీమ్**



**బంట్వారం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఏర్పాటును భారత్ పాక్ విభజనతో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అమరవీరుల త్యాగాలను, తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆ వ్యాఖ్యలపట్ల తెలంగాణ ఉద్యమకారుడు అజీమ్ తీవ్రంగా కండించారు, ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రజా జ్యోతి దినపత్రిక తో మాట్లాడుతూ,,, తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన సహించబోమని 60 ఏండ్ల గా అవిరామంగా,సుధీర్గ పోరాటం ద్వారా దాదాపు 1200 మంది విద్యార్థుల బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని మత విద్వేషాల కారణంగా జరిగిన దేశ విభజనతో పోల్చడం బిజెపి అజ్ఞానం,విద్వేషపూరిత వైఖరికి నిదర్శమని మండిపడ్డారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్రం పట్ల అవమానించేలా మాట్లాడుతుంటే,అదే సభలో ఉన్న బిజెపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం పట్ల కనీస అవగాహన లేని అజ్ఞాని తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెండో రోజు నిలిచిన రిజిస్ట్రేషన్లు

**కలెక్టరేట్ ముట్టడికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరిక**



దౌల్తాబాద్ మండల కేంద్రంలో రెవెన్యూ పాలన అస్తవ్యస్తంగా మారి ంది. అధికారుల మధ్య సమన్వయ లోపం, అంతర్గత విభేదాలు సామాన్య ప్రజలకు శాపంగా పరిణమించాయి. గత రెండు రోజులుగా తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపో వడంతో భూముల క్రయవిక్రయాల కోసం వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అధికారుల మధ్య 'కీ' వార్?**

విశ్వసనీయ సమాచారం ప్రకారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అత్యంత కీలకమైన 'డిజిటల్ లాగిన్ కీ' ప్రస్తుతం డిప్యూటీ ఎంఆర్వో వద్దే ఉంది. ఆయన గత రెండు రో జులుగా కార్యాలయానికి రాకపోవడం, ఆ కీని ఎంఆర్వోకు అప్పగించ కపోవడంతో లావాదేవీలన్నీ స్తంభించిపోయాయి. దూరం ప్రాంతాల నుండి డబ్బు లు సర్దుబాటు చేసుకుని, స్లాట్లు బుక్ చేసుకున్న రైతులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం.. ముట్టడి హెచ్చరిక**

ఈ విషయంపై బీఆర్ఎస్ నాయకులు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే దౌల్తాబాద్ మండలం లో ఇలాంటి పరిస్థితులు ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.అలాగే డిప్యూటీ ఎంఆర్వో తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు కోట్ల మహిపాల్ ముదిరాజ్, ఫకీరప్ప,,ాజూ వైస్ చైర్మన్ తోక ఆశప్ప, మాజీ సర్ప ంచ్ సంతోష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, మహిపాల్, శివకుమార్, బాల్‌రాజ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.